# STUDENT STUDY PROJECT

**ON**

“ రైతు ఆర్థిక జీవనంలో రైతుబంధు ప్రాముఖ్యత ”

**Submitted to**

# Department of Economics


**Dr.BRR Government Degree College Jadcherla**
**Mahabubnagar (DIST), Telangana State, India-509301**

**(Accredited by NAAC with “B++” Grade,**
**An ISO 9001-2015 Institution**
**Affiliated to Palamuru University)**


**VI Semester**

**Academic Year 2022-23**

# DR.BRR GOVT DEGREE COLLEGE JADCHERLA, MAHABOOBNAGAR DIST

## DEPARTMENT OF ECONOMICS

**Student Study Project**

# రైతు ఆర్థిక జీవనంలో రైతుబంధు ప్రాముఖ్యత

**submitted by**

| | | |
|---|---|---|
| N.SRIKANTH | BA(EPP)T/M 3RDYEAR | 20033006111508 |
| N.SHIVAKUMAR GOUD | BA(EPP)T/M 3RDYEAR | 20033006111509 |
| P.SHIVAKUMAR | BA(EPP)T/M 3RDYEAR | 20033006111511 |
| PEDDA THAYAPPA | BA(EPP)T/M 3RDYEAR | 20033006111513 |
| C.SAI KUMAR | BA(HECA)T/M 3RD YEAR | 20033006353502 |

***Supervisor***

***R.Nagaraju***

***DEPARTMENT OF ECONOMICS***

PRINCIPAL
Dr. B.R.R. Goverment Degree College
JADCHERLA

# DR. BRR GOVERNMENT DEGREE COLLEGE

## JADCHERLA, MAHABOOBNAGAR DIST,

**TELANGANA**

## *CERTIFICATE*

This is to certify that the present work titled "**Importance of Rythubandhu in the Economic life of a farmer**" (**The study of Jadcherla**) is the prsent project work of N.Srikanth, N.Shivakumar Goud , P.Shivakumar , Pedda Thayappa, C.Sai kumar, Under the supervision of R.Nagaraju Asst. Prof. of Economics , Dr.BRR Government Degree College, Jadcherla. No part of this work has been submitted to any other University for the award of any Degree.

Date:

**R. Nagaraju**

**Asst. Prof. of Economics**

**Principal**

PRINCIPAL
Dr. B.R.R. Goverment Degree College
JADCHERLA

**Dr.BRR Govt. Degree College**

**Jadcherla**

# DECLARATION

We hereby declare that the investigation results incorporated in the present project titled **"Importance of Rythubandhu in the Economic life of a farmer" (The study of Jadcherla)** were originally carried out by us under the supervision of "R.NAGARAJU" Asst. Prof. of Economics , Dr. BRR Government college Jadcherla. No part of this work has been submitted to any other university for the award of Degree.

| S.No | NAME OF THE STUDENT | Class | HALL TICKET NO | SIGNATURE |
|---|---|---|---|---|
| 1 | N.SRIKANTH | BA(EPP)T/M 3RD YEAR | 20033006111508 | N. srikanth |
| 2 | N.SHIVAKUMAR GOUD | BA(EPP)T/M 3RD YEAR | 20033006111509 | N. Shivakumar goud |
| 3 | P.SHIVAKUMAR | BA(EPP)T/M 3RD YEAR | 20033006111511 | P. శివకుమార్ |
| 4 | PEDDA THAYAPPA | BA(EPP)T/M 3RD YEAR | 20033006111513 | Peddathayappa |
| 5 | C.SAI KUMAR | BA(HECA) T/M 3RD YEAR | 20033006353502 | C. Sai kumar |

Date:

## DR.BRR GOVERNMENT DEGREE COLLEGE

JADCHERLA, MAHABOOBNAGAR DIST,

TELANGANA

**CERTIFICATE**

This is to certify that the present work titled "**Importance of Rythubandhu in the economic life of a farmer**" **(The study of Jadcherla)** is the project work of N.Srikanth, N.Shivakumar Goud, P.Shivakumar, Pedda Thayappa, C.Sai kumar under the supervision of R.Nagaraju, Asst. Prof. of Economics, Dr.BRR Government Degree college, Jadcherla. No part of this work has been submitted to any other University for the award of any Degree.

**Date:**

**R. Nagaraju**

**Asst. Prof. of Economics**

PRINCIPAL
Dr. B.R.R. Goverment Degree College
JADCHERLA

**Principal**

**Dr.BRR Govt. Degree college**

**Jadcherla**

# DECLARATION

We hereby declare that the investigation results incorporated in the present project titled **"Importance of Rythubandhu in the Economic life of a farmer"** **(The study of Jadcherla)** were original carried out by us under the supervision of "R. NAGARAJU" Asst. Prof. of Economics, Dr.BRR Government College Jadcherla. No part of this work has been submitted to any other University for the award of Degree.

| S.NO | NAME OF THE STUDENT | Class | HALL TICKET NO. | SIGNATURE1 |
|---|---|---|---|---|
| 1 | N.SRIKANTH | BA(EPP)T/M 3RD YEAR | 20033006111508 | N. srikanth |
| 2 | N.SHIVAKUMAR GOUD | BA(EPP)T/M 3RD YEAR | 2003006111509 | N.Shivakumar goud |
| 3 | P.SHIVAKUMAR | BA(EPP)T/M 3RD YEAR | 20033006111511 | P. [illegible] |
| 4 | PEDDA THAYAPPA | BA(EPP)T/M 3RD YEAR | 20033006111513 | Peddathayappa |
| 5 | C.SAI KUMAR | BA(HECA)T/M 3RD YEAR | 20033006353502 | C. Sai Kumar |

Date:

# రైతు ఆర్థిక జీవనంలో రైతుబంధు ప్రాముఖ్యత:

తెలంగాణ
రైతుబంధు
పంట పెట్టుబడి మద్దతు పథకం

**RYTHU BANDHU**
AGRICULTURE INVESTMENT SUPPORT SCHEME

రైతుబీమా

**RYTHU BIMA**
FARMER'S INSURANCE



## పరిచయం:

వ్యవసాయం కోసం పెట్టుబడిని ఋణంగా నగదు రూపంలో రైతులకు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకమే **రైతుబంధు పథకం**.ఈ పథకాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు 2018, మే 10న కరీంనగర్ జిల్లా, హుజూరాబాద్ నియోజకవర్గంలోని శాలపల్లి - ఇందిరానగర్ వద్ద ప్రారంభించాడు. మొట్టమొదటి సారిగా ధర్మరాజుపల్లి వాసులు తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు చేతుల మీదుగా చెక్కులు, పట్టాదార్ పాసు పుస్తకాలు అందుకున్నారు.

**రైతుబందు పథకం కోసం తెలంగాణ ప్రభుత్వం ఈ పథకం అమలుకు 2018 తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో 12వేల కోట్ల రూపాయలు కేటాయించారు.**

రైతుబంధు పథకం కింద ప్రభుత్వం ఎకరానికి రూ.5 వేల చొప్పున సాగుకు పెట్టుబడి సాయం చేయనుంది. ఖరీఫ్, రబీ సీజన్ లకు ఎకరానికి రూ. 5000 చొప్పున రెండు సీజన్లకు కలిపి రూ. 10000 పెట్టుబడిగా ఇవ్వనుంది. ఈ మొత్తాన్ని రైతుకు చెక్కుల రూపంలో ఇవ్వనున్నారు. అదే విధంగా ఈ పథకం కింద నిల్వ ఉంచిన సరుకుపై రుణం తీసుకున్న రైతులకు ఆరు నెలల పాటు వడ్డీ రాయితీ ఇస్తారు. రైతులు తాము తీసుకున్న రుణాలపై ఎలాంటి వడ్డీని చెల్లించాల్సిన అవసరం లేదు. ఆరు నెలల తర్వాత అనగా 181 వ రోజు నుంచి 270 వ రోజు వరకు వారు తీసుకున్న రుణంపై 12 శాతం చొప్పున వడ్డీ వసూలు చేస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 58.34 లక్షల మంది రైతులకు పెట్టుబడిసాయం అందిస్తుంది. ( గిరిజనభూములు కలిపి మొత్తం కోట్ల ఎకరాలకు ఈ పథకం అమలుకోసం బడ్జెట్‌లో రూ.12 వేల కోట్లు కేటాయించారు. తెలంగాణా రాష్ట్ర గణాంక సంకలనం 2020 ఉన్న వివరములను పరిశీలిస్తే , రైతుబంధు పథకం కింద పొందిన వ్యవసాయదారులలో 90% చిన్నరైతులు , సన్నకారు రైతులే ఉన్నారు . ఈ పథకం మొత్తం లబ్ధి పొందిన వాటిలో నల్గొండ జిల్లాలోని 4,32,059 రైతులు ఈ పథకం ద్వారా ప్రయోజనము పొందినారు. రాష్ట్రము మొత్తములో ఎక్కువ మొత్తంలోరైతుబంధు పథకం ప్రయోజనం పొందిన రైతులలో నల్గొండ జిల్లా

ప్రథమ స్థానం లో ఉన్నది, తర్వాతి స్థానాలలో సంగారెడ్డి, రంగారెడ్డి, ఖమ్మం, నాగర్ కర్నూల్ జిల్లాలు ఉన్నవి . రైతుబంధు లబ్ధిదారులను క్రింది పట్టిక ద్వారా చూడ వచ్చును.

**లబ్ధి దారులు**

| క్రమ సంఖ్య | రైతులు | ప్రయోజనం పొందినవారు |
|---|---|---|
| 1 | సన్నకారు 2-47 ఎకరాలలో ఉన్నవారు | 40,46,969 |
| 2 | చిన్న రైతులు 2-48- 4-94 ఎకరాలలో ఉన్నవారు | 11,33,829 |
| 3 | తక్కువ , మధ్య తరగతి రైతులు 4-95 - 9-88 ఎకరాలలో ఉన్నవారు | 5,01,994 |
| 4 | మధ్య తరగతి రైతులు 9-89 -24-78 ఎకరాలలో ఉన్నవారు | 92,997 |
| 5 | పెద్ద రైతులు 24-79 ఎకరాల పైన ఉన్నవారు | 6,099 |

| భూ కమతాలు | రైతుల సంఖ్య |
|---|---|
| 2 ఎకరాల లోపు | 42 లక్షలు (90%) |

| | |
|---|---|
| 5 ఎకరాల లోపు | 11 లక్షలు |
| 5-10 ఎకరాల లోపు | 4.4 లక్షలు |
| > 10 ఎకరాల కంటే ఎక్కువ | 94,000 |
| > 25 ఎకరాల కంటే ఎక్కువ | 6488 |

మొదట్లో 2018-19 సంవత్సరంలో ఎకరానికి రూ.4వేల చొప్పున రెండు పంటలకోసం రెండు విడతల్లో ప్రతి రైతుకు మొత్తం ఏడాదికి రూ. 8వేలను ప్రభుత్వం అందించారు. పునాస పంట పెట్టుబడిని ఏప్రిల్ నుంచి, యాసంగి పంట పెట్టుబడిని నవంబర్ నుంచి పంపిణీ చేశారు. 2019-20 నుంచి పంట పెట్టుబడి సాయాన్ని ఎకరాకు రూ.4 వేల నుంచి రూ.5 వేలకు పెంచి, రైతుకు ఎకరాకు సంవత్సరానికి రూ.10 వేలు అందజేస్తున్నారు. ఈ పథకం కింద 2021 వరకు రూ.50 వేల కోట్లకు పైగా రైతుల ఖాతాల్లో జమచేయబడ్డాయి. పంట పెట్టుబడి పథకం వల్ల 90.5 శాతం ఉన్న పేద రైతులు లబ్ధి పొందారు.

2022 జూన్ 28న తొమ్మిదో విడత రైతుబంధు పెట్టుబడి సాయం పంపిణీ ప్రారంభమైంది. ఈ వానకాలం సీజన్‌కు 68.94 లక్షలమంది రైతులు రైతుబంధుకు అర్హులు కాగా, రైతుబంధు పంపిణీ కోసం రూ.7,654.43 కోట్లు పంపిణీ చేశారు. ఈ సీజన్ పంపిణీతో ఇప్పటివరకు అందించిన సాయం రూ. 58,102 కోట్లకు చేరింది.

రైతుబంధు పథకంలో భాగంగా రూ.50వేల కోట్లు రైతులకు నేరుగా అందించిన సందర్భంగా 2022 జనవరి 3 నుండి 10 వరకు రాష్ట్రవ్యాప్తంగా రైతుబంధు వారోత్సవాలు జరిగాయి. ఈ వారోత్సవాలలో రైతుబంధు సంబురాల రంగవల్లులు, వరినారుతో కేసీఆర్ చిత్రపటాలను తయారు చేయడం, ట్రాక్టర్-ఎడ్లబండ్ల ర్యాలీలు, సీఎం కేసీఆర్ చిత్రపటానికి పూలాభిషేకం-పాలాభిషేకాలు, చిత్రలేఖన-వ్యాసరచన పోటీలు వంటివి నిర్వహించబడ్డాయి.

2018 ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ తమ ప్రభుత్వం నడిపించిన రైతు బంధు పథకాన్ని తమ సానుకూలాంశంగా ప్రచారం చేసుకుంది. అయితే విపక్షాలు మాత్రం ఈ పథకం కేవలం పెద్ద రైతులకు, భూస్వాములకు లాభం చేకూర్చడానికే నడిచిందనీ, అసలు వ్యవసాయం చేసి కష్టనష్టాలు అనుభవించే కౌలు రైతులకు దీని వల్ల రూపాయి కూడా లాభం లేదని విమర్శించారు.



**నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, జనవరి** 9: ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు చొరవతో తెలంగాణలో ఎవుసం పండుగలా మారింది. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో రైతుబంధు పథకం కింద ఎకరానికి రూ.10 వేలు అందజేస్తుండటంతో అన్నదాతల పెట్టుబడి రందితీరింది. పెట్టుబడి సాయం రూ.50 వేల కోట్లకు చేరువవ్వటంతో ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా సంబురాలు మిన్నంటాయి. రైతులతో కలిసి మంత్రు లు, ఇతర ప్రజాప్రతినిధులు సీఎం కేసీఆర్ చిత్రపటాలకు పాలు, పంటల ఉత్పత్తులతో అభిషేకాలు చేసి కృతజ్ఞతలు తెలిపారు.

### ఎడ్లబండ్ల ర్యాలీలు, ముగ్గుల పోటీలు

రైతుబంధు వారోత్సవాల్లో భాగంగా పలు జిల్లాల్లో వేడుకలు అంబరాన్నంటాయి. ఎడ్లబండ్ల ర్యాలీలు, ముగ్గు ల పోటీలతో సంక్రాంతి పండుగను మరిపించాయి. నిర్మల్ జిల్లా సోన్, దిలావర్‌పూర్‌లో నిర్వహించిన ఎడ్లబండ్ల ర్యాలీలో దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పాల్గొన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రైతుబంధు పథకం ఎందుకు అమలు చేయట్లేదని రాష్ట్ర బీజేపీ నాయకులను ఆయన ప్రశ్నించారు. త్వరలో జరుగనున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో కమలం పార్టీకి భంగపాటు తప్పదని జోస్యంచెప్పారు.
నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, జనవరి 9: ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు చొరవతో తెలంగాణలో ఎవుసం పండుగలా మారింది. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో రైతుబంధు పథకం కింద ఎకరానికి రూ.10 వేలు అందజేస్తుండటంతో అన్నదాతల పెట్టుబడి రందితీరింది. పెట్టుబడి సాయం రూ.50 వేల కోట్లకు చేరువవ్వటంతో ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా సంబురాలు

మిన్నంటాయి. రైతులతో కలిసి మంత్రు లు, ఇతర ప్రజాప్రతినిధులు సీఎం కేసీఆర్ చిత్రపటాలకు పాలు, పంటల ఉత్పత్తులతో అభిషేకాలు చేసి కృతజ్ఞతలు తెలిపారు.

**ఎడ్లబండ్ల ర్యాలీలు, ముగ్గుల పోటీలు**

రైతుబంధు వారోత్సవాల్లో భాగంగా పలు జిల్లాల్లో వేడుకలు అంబరాన్నంటాయి. ఎడ్లబండ్ల ర్యాలీలు, ముగ్గు ల పోటీలతో సంక్రాంతి పండుగను మరిపించాయి. నిర్మల్ జిల్లా సోన్, దిలావర్‌పూర్‌లో నిర్వహించిన ఎడ్లబండ్ల ర్యాలీలో దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పాల్గొన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రైతుబంధు పథకం ఎందుకు అమలు చేయట్లేదని రాష్ట్ర బీజేపీ నాయకులను ఆయన ప్రశ్నించారు. త్వరలో జరుగనున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో కమలం పార్టీకి భంగపాటు తప్పదని జోస్యంచెప్పారు.

## రైతుబందు పథకం లక్ష్యాలు:

- తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఎక్కడి నుంచి అప్పు తీసుకోకండ అడ్డుకోవడం.
- రైతులకు రుణమాఫీ చేయడం కోసం రైతుబంధు పథకం ను ప్రారంభించారు.
- రైతుబందు పథకం రైతుల వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి మరియు రాష్ట్ర ఆర్థిక ఉత్పత్తిని పెంచడం కోసం అవసరం.
- రైతుబందు పథకం ద్వారా ఎక్కువ మోతాదులో పంట దిగుబడి సాధించడం.
- తెలంగాణలో రైతుల అభివృద్ధి కోసం రైతుబంధు పథకం ఏర్పాటు.

## సాహిత్య సమీక్ష:

- రైతుబందు మాదిరిగానే రైతులకు రుణమాఫీ చేసే వారు

- ❖ రైతులకు పాస్ బుక్ లను తమతోనే పెట్టుకొని బ్యాంక్ లలో లోన్ లు ఇచ్చే వారు
- ❖ వరదలు,అకాల వర్షాలు వచ్చినపుడు రైతులకు రుణమాఫీ లు చేసేవారు
- ❖ రైతుబంధు పథకం అనేది రాష్ట్రంలో కొత్తగా ప్రవేశపెట్టారు
- ❖ రైతుబంధు పథకం అనేది కొత్తగా భూమి రైతులకు కొంతవరకు ఆర్థిక సహాయం చేస్తుంది

## పరికల్పన:

- ❖ రైతుబంధు పథకం పలు గ్రామాలలోని రైతులపై ప్రభావం చూపుతుంది…
- ❖ రైతుబంధు పథకం అనేది అందరి రైతులకు సమానంగా అందటం లేదు…
- ❖ భూమి ఉన్న కొంతమంది రైతులకు మాత్రమే వర్తిస్తుంది…
- ❖ భూమి లేని కౌలు రైతులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం అందటం లేదు…
- ❖ భూమి లేని కౌలు రైతులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం అందటం లేదు దీని…
- ❖ వలన కౌలు రైతులు నష్టపోతున్నారు…
- ❖ రైతుబంధు పథకం వలన ఎక్కువ భూమి ఉన్న వాడు వ్యవసాయం చేయకుండా కౌలుకి ఇచ్చి వచ్చిన నగదును వాడు వాడుకుంటున్నాడు…
- ❖ దీని వలన భూస్వాములకు మాత్రమే ఎక్కువ లాభం చేకూరుతుంది…
- ❖ పేద రైతులకు ఎలాంటి లాభం చేకూరటం లేదు…
- ❖ కౌలురైతులకి సహాయం చేయుటకు ప్రభుత్వం మరో పథకాన్ని అమలు చేయాలి


## అధ్యయన పద్ధతి :

- ఈ సమాచారాన్ని మేము సెకండరీ సోర్స్ సహాయంతో సేకరించాము.

- అంతర్జాలం నుంచి ఈ సమాచారాన్ని సేకరించాము.
- రైతుబందుకి సంబంధిన కొన్ని దిన పత్రికల సహాయంతో సేకరించాము.
- మా కళాశాల ఉపాధ్యాయుల ద్వారా కొంత సమాచారాన్ని సేకరించాము.
- మా నాన్న ఒక రైతు కాబట్టి మా నాన్న ద్వారా కూడా కొంత సమాచారాన్ని తెలుసుకో గలిగాము.

**డేటా విశ్లేషణ:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాల్లో రైతుబంధు ఒకటి. గ్రామాల్లో వ్యవసాయ ఉత్పత్తి మరింత ప్రోత్సహించి, రైతుల ఆదాయం పెంచేందుకు నగదు రూపంలో రుణాలను అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన పథకమే రైతు బంధు.




రైతులు ప్రైవేట్ అప్పుల ఊబిలో చిక్కుకుపోకుండా ఈ స్కీమ్ కాపాడుతోంది. 2018-19 ఖరీఫ్ సీజన్ నుంచి రైతులకు కావాల్సిన తొలి పెట్టుబడిని ప్రభుత్వమే చూసుకుంటోంది. ఒక్కో ఎకరానికి, ఒక్కో రైతుకి ప్రతి సీజన్‌లో రూ.5000ను ప్రభుత్వం రైతుల అకౌంట్లోకి జమ చేస్తుంది. ఇలా రెండు పంటలుగా

తీసుకుంటే ప్రజలకు రూ.10 వేలు ప్రభుత్వం నుంచి అందుతున్నాయి. విత్తనాలు, రసాయనాలు, ఎరువులను కొనుగోలు చేసుకునేందుకు, ఇతరాత్ర అవసరాలకు రైతుల చేతికి ఈ నగదును ప్రభుత్వం రైతు బంధు కింద ఇస్తోంది. రైతులకు మద్ధతునిచ్చేందుకు భారత్‌లో ప్రవేశపెట్టిన తొలి పెట్టుబడి పథకం ఇదే కావడం విశేషం. రైతు బంధు కింద డబ్బులను తెలంగాణ ప్రభుత్వం నేరుగా రైతుల బ్యాంకు అకౌంట్లలోకే వేస్తోంది.

## రైతు బంధు పథకాన్ని తొలిసారిగా...




రైతు బంధు పథకాన్ని తొలిసారి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు(కేసీఆర్) జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో జరిగిన రైతుల సమన్వయ కమిటీ(రైతు సమన్వయ సమితి) కాన్ఫరెన్స్‌లో ఫిబ్రవరి 25న, 2018లో ప్రకటించారు. ఆ తర్వాత 2018 మే 10న కరీంనగర్ జిల్లా, హుజురాబాద్ నియోజకవర్గంలోని ధర్మరాజుపల్లి గ్రామంలో అధికారికంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు. 2018-19 బడ్జెట్‌లోనే కేంద్రం ఈ రైతు బంధు పథకం కోసం రూ.12 వేల కోట్లను కేటాయించింది. అంతేకాక 2021లో ఈ పథకం కింద రూ.50 వేల కోట్లను రైతు ఖాతాల్లోకి ప్రభుత్వం జమ చేసింది.

## ఈ పథకం ప్రయోజనాలు:



పథకం కింద తెలంగాణ ప్రభుత్వం రుణాలను అందిస్తోంది. ఈ పథకం కింద తీసుకునే రుణాలకు కూడా రైతులు ఎలాంటి వడ్డీని చెల్లించాల్సినవసరం లేదు. 58.33 లక్షల మంది రైతులు ఈ పథకం కింద ప్రతి ఏడాది పెట్టుబడి సాయం పొందుతున్నారు. రాష్ట్రంలో 1.43 కోట్ల ఎకరాలలో పంట సాగు జరుగుతోంది. తెలంగాణలో సుమారు 55 శాతం మంది జనాభా వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. ఈ పంట పెట్టుబడి పథకం వల్ల 90.5 శాతానికి పైగా పేద ప్రజలు ప్రయోజనం పొందుతున్నారు. అంతకుముందు రైతులకు పంట సాయం దొరకకపోతుండటంతో.. పెట్టుబడిదారులు, దళారుల నుంచి అప్పులు తెచ్చుకునేవారు. వారు రైతులపై అధిక వడ్డీలు విధించేవారు. ఈ వడ్డీలతో రైతులు అప్పులు పాలై, ఆత్మహత్యలు చేసుకునేవారు. ఈ సమస్యలకు చెక్ పెట్టేందుకు తెలంగాణ ప్రభుత్వ రైతు బంధు పథకాన్ని ప్రవేశపెట్టింది.

## రైతుబంధుకు కావాల్సిన అర్హతలు:




- తెలంగాణ రాష్ట్రానికి చెందిన పర్మినెంట్ రెసిడెంట్లకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది.

➤ రైతు కచ్చితంగా ఆ భూమికి యజమాని అయి ఉండాలి.

➤ రాష్ట్రంలో చిన్న, సన్నకారు రైతులకు మాత్రమే ఈ స్కీమ్.

➤ కమర్షియల్ రైతులు, సంపన్న వర్గానికి చెందిన రైతులు ఈ పథకం నుంచి ప్రయోజనాలు పొందలేరు.

➤ ఏదైనా ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగం ఉన్న రైతులు కూడా ఈ స్కీమ్ కింద అనర్హులు.

## రైతుబంధు పథకానికి ధరకాస్తు ఎలా చేసుకోవాలి:

మీ ప్రాంతాలలో ఉన్న అగ్రికల్చర్ ఆఫీసర్ ద్వారా రైతు బంధు పథకాన్ని దరఖాస్తు చేసుకోవచ్చు. ధరణిపోర్టల్‌లో ఉన్న రైతుల భూములకు మాత్రమే రైతు బంధు లభిస్తుందని ప్రభుత్వం చెప్పింది. అందుకే ఎప్పటికప్పుడు ధరణి పోర్టల్‌లో మీ భూముల వివరాలను అప్ డేట్ చేసుకోవాలని సూచించింది.

అంతేకాక **http://rythubandhu.telangana.gov.in/Default_RB1.aspx** పై క్లిక్ చేసి అధికారిక వెబ్‌సైట్‌లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే రైతు బంధు స్కీమ్ దరఖాస్తు చేసుకునేటప్పుడు మాత్రమే మెనూ బారులో ఈ ఆప్షన్ కనిపిస్తుంది. ఇయర్‌ను, పీపీబీఎన్ఓ నెంబర్‌ను నమోదు చేసి, సబ్‌మిట్ కొట్టాలి. అవసరమైన వివరాలన్ని నింపి, డాక్యుమెంట్లు సమర్పించాలి.హెల్ప్‌లైన్ నెంబర్లు.. రైతు బంధు కోసం సమర్పించాల్సిన నెంబర్.. **04023383520,** ఈమెయిల్ ఐడీ omag-ts@nic.in.

## <u>ఈ ప్రాజెక్ట్ ద్వారా గుర్తించిన అంశాలు</u>:


- ఈ పథకం ఆధారంగా రైతుకు ప్రభుత్వం నుంచి కొంత ఆర్థిక సహాయం జరుగుతుంది.
- ఈ పథకం ఆధారంగా రైతులకు కొంత మేలు జరిగింది అని చెప్పవచ్చు.
- ఈ పథకం ఆధారంగా పేద రైతులు కూడా వ్యవసాయం చేయగలుగుతున్నారు.
- ఈ పథకం ఆధారంగా కేవలం భూమి ఉన్న రైతులకు మాత్రమే సహాయం జరుగుతుంది.
- ఈ పథకం ఆధారంగా కౌలు రైతులకు ఎలాంటి సహాయం అందటం లేదు.
- కొందరు భూస్వాములు రైతుభందును భూస్వాములు వృధా చేసి కేవలం వారు సొంత అవసరాలకు మాత్రమే వాడుకుంటున్నారు.
- భూస్వాములు వ్యవసాయం చేయకుండా కౌలుకు ఇచ్చి వారు రైతుబందును అనుభవిస్తున్నారు.
- కౌలు రైతులకు కూడా కొంత ఆర్థిక సహాయం చేయడం కోసం కొన్ని కొత్త పథకాలను అమలు చేయాలి.
- భూస్వాములకు రైతుభందు అందించ రాదు.
- రైతుబందు పథకం ద్వారా పంటల సాగు శాతం మెరుగుపడింది.
- రైతులు కూడా ఈ ఆర్థిక సహాయం ద్వారా పంటల సాగు చేయుటకు ఉత్సాహం చూపిస్తున్నారు.

భవిష్యత్తు పరిశోధకులకు మేం ఇవ్వబోయే సూచనలు:

- మేము సెకండరీ సోర్స్ ను ఉపయోగించం కాబట్టి మీరు ప్రైమరీ సోర్స్ ఉపయోగిస్తే బాగుంటుంది.
- దీని ద్వారా మీరు రైతుల ను నేరుగా వారి యొక్క అభిప్రాయాలను తెలుసుకోవచ్చు.

## ముగింపు:

ప్రాజెక్ట్ ను మేము 5మంది కలిసి చేశాం. ఈ ప్రాజెక్ట్ చేయడం ద్వారా రైతుబంధు పథకం యొక్క అమలు తీరు గురించి తెలుసుకున్నాం,మరియు రైతుల జీవితంలో రైతుబంధు యొక్క ప్రభావం ను తెలుసుకున్నాం. రైతుబంధు యొక్క పనితీరు మరియు దాని యొక్క అవశ్యకతను,మరియు రైతుబంధు పథకం అనునది రైతులకు చేసిన సహాయం గురించి పూర్తిగా తెలిసింది. మరియు కౌలు రైతుల యొక్క బాధల గురించి కూడా తెలిశాయి. వారికి ఎలాంటి సహాయం చేకురదని కూడా తెలిసింది రైతుబంధు పథకాన్ని అమలు చేసి మా లాంటి పేదల రైతుల జీవితాలలో వెలుగులు నింపినందుకు తెలంగాణ ప్రభుత్వానికి ధన్యావాదాలు,కౌలు రైతులకు కూడా ఆర్థిక సహాయం అందించేలా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలని మా యొక్క అభిప్రాయాలు...


BANK
రైతు బంధు



